

ఫిలింనగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తదితరులు




హిమాయత్‌నగర్: రోడ్డు నంబర్ 8 లోని ఓ చర్చిలో పాల్గొని కేక్ చేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు

# శాంతిమార్గంలో నడవాలి

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

## చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

బంజారాహిల్స్/బన్సీలాల్‌పేట్/హిమాయత్‌నగర్,డిసెంబర్ 25: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలోని చర్చిల్లో అర్ధరాత్రి నుంచే క్రీస్తు రాకను స్వాగతిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా పేదలకు అందజేసే క్రిస్మస్ కానుకలను సోమవారం కొన్ని చర్చిలలో అందజేశారు. కాగా మరికొన్ని చర్చిలకు కానుకలు అందకపోవడంతో పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాలేదు.

**● బోయిగూడ చర్చిలో..**

న్యూబోయిగూడలోని సెయింట్ జాన్ మరియా వియాన్నే చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు ఏసు జననం, ఆయన మనకు ఇచ్చిన శాంతి సందేశం గురించి రెవరెండ్ పాదర్ ప్రతాప్ వివరించారు. బోయిగూడ పరిసర ప్రాంతల నుంచి పెద్ద ఎత్తున్న క్రైస్తవ కుటుంబాలు హాజరయ్యారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో పశువుల పాకలో బాల ఏసు జననం గురించి ప్రదర్శించిన బొమ్మల కొలువు అందరిని ఆకట్టుకున్నది.



అమీర్‌పేట్: సనత్‌నగర్‌లోని మార్లిన్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో పాదర్లు తదితరులు

**● చిన్నారులకు క్రిస్మస్ కానుకల పంపిణీ**

పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం వ్యానులో నగరమంతా తిరుగుతూ, రోడ్డు పక్కన ఉన్న వలస కార్మికుల పిల్లలు, అనాథలు, మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు కానుకలు, తిను బండారాలు, ఆట వస్తువులను అందజేసినట్లు స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావనిలు తెలిపారు.

**● కమనీయం...క్రిస్మస్ సంబురాలు**

క్రిస్టమస్ పండుగ సందర్భంగా నారాయణగూడలోని బాప్టిస్టు చర్చి, రాంకోఠిలోని సీఎస్ఐ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. బైబిల్‌లోని పలు వాక్యాలను చదివి సందేశం ఇచ్చారు.ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని షరోన్ చర్చిలో ప్రత్యేక సందేశాన్ని అందజేస్తున్న రెవరెండ్ ప్రభుదాస్



క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న స్కై ఫౌండేషన్ సభ్యులు



మేరీమాత గుహ వద్ద కొవ్వొత్తులు వెలిగించిన భక్తులు



వెంకటరమణ కాలనీలో క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

## భగవద్గీతను విశ్వవ్యాప్తం చేయాలి

ఖైరతాబాద్, డిసెంబర్ 25 : మానువునికి జీవన విధానాన్ని నేర్పిన భగవద్గీత సారాన్ని విశ్వవ్యాప్తం చేయాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయరు స్వామి అన్నారు. విశ్వ సనాతన మహాభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం విశ్వగురువుగా అవతరిస్తున్నదని, అందుకు భారతమే ప్రేరణ ఇస్తుందన్నారు. ఈ పుణ్యదేశంలో వేదాలు, ఇతిహాసాలు, పురాణాలే ప్రధాన పాత్ర పోషిస్తాయని, మానవుడు చెడు, మంచి ప్రవర్తనతో ఘర్షణ పడుతుంటాడని, అలాంటి తరుణంలో మహాభారతం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. నాడు శ్రీకృష్ణుడు మంచి వైపు నిలబడి అర్జునుడికి హితోపదేశం చేశారన్నారు.

ఫౌండేషన్ భగవద్గీతను విశ్వవ్యాప్తం చేయాలని సంకల్పించడం గొప్ప విషయమన్నారు. విరంచీ ఆస్పత్రి, లతమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవి లత మాతాజీ మాట్లాడుతూ మనుషులకు వచ్చే సందేహాలకు భాగవతంలోనే సమాధానం దొరుకుతుందన్నారు. ఈ సమావేశంలో గోవింద పీఠ ప్రతినిధి శ్రీరామ్, శ్రీ చైతన్య గౌదియా మఠ్ ప్రతినిధి జితేంద్రియ మహారాజ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ లేని సమాజం కోసం కృషి చేయాలి



హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్య

హిమాయత్‌నగర్,డిసెంబర్ 25: దేశంలో వర్గ,కుల నిర్మూలన జరిగినప్పుడే దోపిడీలేని సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పీపీయూఎస్(ఆర్ఎం) రాష్ట్ర అధికార ప్రతినిధి చామకూరి నర్సయ్య అన్నారు.సోమవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న ఆలోచన సిద్ధాంతాన్ని ఆచరణలో ఏర్పాటు చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు వెంకట్‌యాదవ్,గణేష్,వెంకన్న,శివకుమార్,జీవన్,సైదుల్‌గౌడ్ పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా..



ఖైరతాబాద్‌లో అటల్ సేవా దళ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సేవాదల్ చైర్మన్ బొట్టు పరమానంద్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మానేకార్ చంద్రుబాబా, రాజేశ్ యాదవ్, సలహాదారులు కాటం నర్సింహ యాదవ్‌లు ,మల్లేశ్ యాదవ్, వీరస్వామి, వేణుగోపాలచారి, కృష్ణ యాదవ్, వీణామాధురి, యాదగిరి, నర్సింహాగౌడ్, కిషన్, బ్రహ్మం, రాజీవ్ తదితరులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. – ఖైరతాబాద్



మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయ్ జయంతిని రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీర శ్రీకాంత్, ఆకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. – బేగంపేట, డిసెంబర్ 25

